# మహారాష్ట్ర రాజ్య మాధ్యమిక మరియు మాధ్యమికోన్నత శిక్షణ మండలి, పుణె.

# తెలుగు (సంయుక్త భాష) (N)

# [Telugu (Composite Language) (N)]

# 10వ తరగతి (Std. X)

**Time : 2 Hours** **Max. Marks : 40**

## కృత్య పత్రిక – స్వరూపము
## (Format of Activity sheet)

### విభాగము I : గద్య భాగము (అవగాహన, వ్యాకరణము మరియు స్వీయవ్యక్తీకరణ)

Q.1 (A) పరిచిత గద్యము:

(అ) అవగాహన కృత్యము : (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) – 2 మార్కులు
గద్యము (60–80 పదముల వరకు)

(ఇ) వ్యాకరణ కృత్యము (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు)/ – 2 మార్కులు
శబ్దసంపత్తి కృత్యము (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు)

(ఉ) స్వీయ వ్యక్తీకరణ (6–8 వాక్యములు) – 2 మార్కులు

మొత్తము – 6 మార్కులు

(B) పరిచిత గద్యము:

(అ) అవగాహన కృత్యము : (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) – 2 మార్కులు
గద్యము (60–80 పదముల వరకు)

(ఇ) వ్యాకరణ కృత్యము (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు)/ – 2 మార్కులు
శబ్దసంపత్తి కృత్యము (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు)

(ఉ) స్వీయ వ్యక్తీకరణ : (6–8 వాక్యములు) – 2 మార్కులు

మొత్తము – 6 మార్కులు

### (విభాగము II : పద్య భాగము)

Q.2 (A) పరిచిత పద్య భాగము:

(అ) అవగాహన కృత్యము: (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) – 2 మార్కులు
పద్యములు (6–8 పాదములు లేదా 2–3 పద్యాలు)

(ఇ) శబ్ద సంపత్తి కృత్యము (2 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) - 1 మార్కు

(ఉ) భావార్థము/సందేశము (6-8 వాక్యములు) - 2 మార్కులు

మొత్తము - 5 మార్కులు

(B) పరిచిత పద్య భాగము:

(అ) అవగాహన కృత్యము: (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) - 2 మార్కులు

పద్యములు (6-8 పాదములు లేదా 2-3 పద్యాలు)

(ఇ) శబ్ద సంపత్తి కృత్యము : (2 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) - 1 మార్కు

(ఉ) సందేశము/భావార్థము - 2 మార్కులు

మొత్తము - 5 మార్కులు

## (విభాగము III : వ్యాకరణము)

Q.3 (అ) సామాన్య/సంయుక్త వాక్యములు (మూడింటిలో రెండింటికి) - 2 మార్కులు

(ఇ) విభక్తి - ప్రత్యయములు (మూడింటిలో రెండింటికి) - 2 మార్కులు

(ఉ) భాషాభాగములు (మూడింటిలో రెండింటికి) - 2 మార్కులు

మొత్తము - 6 మార్కులు

## (విభాగము IV : లేఖన నైపుణ్యాలు)

Q.4 (అ) అధికార లేఖ (అంశాల ఆధారంగా) (60 - 80 పదములు) (Informal letter based on points)- 4 మార్కులు

(ఇ) అనువాదము (ఆంగ్లమునుండి తెలుగునకు 4 వాక్యములు) (translation from English to Telugu)- 4 మార్కులు

(ఉ) అంశాల ఆధారంగా కథ (60-80 పదములు) (Story writing based on points) - 4 మార్కులు

**(లేదా)**

అంశాల ఆధారంగా సంభాషణ (60-80 పదములు) (Dialogue writing based on points)

మొత్తము - 12 మార్కులు

Prose - 12 Marks

Poetry - 10 Marks

Grammar - 06 Marks

Writing skills - 12 Marks

Total - 40 Marks

# తెలుగు (సంయుక్త భాష) (N)
# [TELUGU (COMPOSITE LANGUAGE) (N)]
# 10వ తరగతి (Std. X)
# నమూనా కృత్యపత్రిక (Specimen Activity sheet)

**Time : 2 hours** **Max. Marks. 40**

## విభాగము I : గద్యభాగము (అవగాహన, వ్యాకరణము మరియు స్వీయవ్యక్తీకరణ)

Q.1 (A) కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి: (2)

(1) బీర్బల్ తన యుక్తి సామర్థ్యాల వలన అక్బర్ చక్రవర్తితో ______________ వుండేవాడు.

(అ) దగ్గరగా (ఆ) సమీపంగా

(ఇ) చనువుగా (ఈ) సన్నిహితంగా

(2) ఎవరూ ______________ చెప్పడానికై ముందుకు రాలేదు.

(అ) ప్రశ్న (ఆ) సమాధానం

(ఇ) ఉత్తరం (ఈ) జవాబు

(3) అందరూ ______________ పొందడానికి తెగ ఆలోచించారు.

(అ) డబ్బు (ఆ) కానుక

(ఇ) బహుమతి (ఈ) ధనము

(4) ఒక వ్యక్తి ______________ తల మీద పెట్టుకొని వచ్చాడు.

(అ) పెట్టె (ఆ) బుట్ట

(ఇ) గంప (ఈ) నులక మంచం.

బీర్బల్ తన యుక్తి సామర్థ్యాల వలన అక్బర్ చక్రవర్తితో ఎంతో చనువుగా ఉండేవాడు. కానీ అప్పుడప్పుడూ మాట పట్టింపులు కూడా వస్తూ ఉండేవి. అలా ఒకసారి అక్బర్ కోపంతో బీర్బల్‌ను ''సభను వదలి వెళ్ళిపో! ఇక ఎప్పుడూ ఈ వైపుకు రాకు'' అని ఆజ్ఞాపించాడు.

బీర్బల్ రాజాజ్ఞ ప్రకారం తిన్నగా ఇంటికి వెళ్ళిపోయాడు. ''ఎవరు వచ్చి అడిగినా ఈ గ్రామం విడిచి వెళ్ళాడని చెప్పండి. అని ఇంట్లో వారికి చెప్పాడు.

కానీ బీర్బల్ లేనిదే అక్బర్‌కు అసలేమీ తోచలేదు. బీర్బల్ కోసం వెతికించాడు. అయినా అతని జాడ తెలియలేదు. అందువలన అక్బర్ బాగా ఆలోచించి ''ఎవరైతే రేపు నా దర్బారుకు సగం ఎండ, సగం నీడలో వస్తారో వారికి బహుమతి లభిస్తుంది'' అని ప్రకటించాడు.

అందరూ బహుమతి పొందడానికి తెగ ఆలోచించారు. కానీ ఎట్టి ఆలోచన తట్టక మిన్నకుండిపోయారు.

మరునాడు సభ ప్రారంభమైనది. ఎవరూ సమాధానం చెప్పడానికై ముందుకు రాలేదు. ఇంతలో ఒక వ్యక్తి నులక మంచాన్ని తల మీద పెట్టుకొని అచ్చటికి వచ్చాడు. ''మహాప్రభో! మీరు సెలవిచ్చినట్లుగా సగం ఎండ, సగం నీడలో నడచి వచ్చేశాను. ధర్మప్రభువులు నా బహుమతి నాకు ఇప్పించండి'' అని వేడుకొన్నాడు.

(ఇ) కింది వాక్యములు ఏ కాలమునకు చెందినవో గుర్తించి రాయండి: (2)

(1) అక్బర్ బీర్బల్ కోసం వెతికించాడు. [ ]

(2) ఎవరైతే రేపు నాదర్బారుకు సగం ఎండ, సగం నీడలో వస్తారో వారికి బహుమతి లభిస్తుంది. [ ]

(ఉ) స్వీయవ్యక్తీకరణ: (2)

సభకు వచ్చిన వ్యక్తి చక్రవర్తిని ఏమని వేడుకున్నాడో మీ సొంతమాటల్లో రాయండి.

(B) కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాలను సరైన క్రమంలో అమర్చి రాయండి: (2)

(1) యుగమునకు ఆదిగా జరుపుకొను పండుగ ఉగాది.

(2) ఉగాది పచ్చడిని దేవునికి నైవేద్యం పెట్టి, తరువాత తాము తింటారు.

(3) మహానుభావుల జన్మదినోత్సవాలను గూడా మనము పండుగలుగా జరుపుకొంటాము.

(4) ప్రజలు భేదభావాలను మరచి కలిసిమెలసి జరుపుకొనే శుభదినాలే పండుగలు.

పండుగలు మన సంతోష సంబరాల కొఱకు ఏర్పడ్డవి. అనేక సంస్కృతులకు, సంప్రదాయాలకు చెందిన ప్రజలు భేదభావాలను మరచి కలిసిమెలసి జరుపుకొనే శుభదినాలే పండుగలు. పండుగలు పలురకాలు. వీనిలో స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి వానిని జాతీయ పండుగలు అంటారు. దీపావళి, దసరా, క్రిస్మస్, రంజాన్, ఈద్ మొదలగు వాటిని సాంస్కృతిక పండుగలని అంటారు. అంతేగాక గాంధీ, నెహ్రూల వంటి మహానుభావుల జన్మదినోత్సవాలను గూడా మనము పండుగలుగా జరుపుకొంటాము.

మనమిప్పుడు భారతీయ పండుగలలో ముఖ్యమైన ఉగాది పండుగను గురించి తెలుసుకొందాము. యుగమునకు ఆదిగా జరుపుకొను పండుగ ఉగాది. దీనినే సంవత్సరాది అని కూడా అంటారు. ఈ పండుగను ప్రతి సంవత్సరము చైత్రశుద్ధ పాడ్యమినాడు జరుపుకొంటారు.

ఉగాది నాడు ఉదయముననే పిల్లలు, పెద్దలు తలంటుస్నానం చేసి కొత్త బట్టలు ధరిస్తారు. మొట్టమొదటగా కొత్త చింతపండు, కొత్త బెల్లం మామిడి ముక్కలు, చెరుకు ముక్కలు, వేప పువ్వు, పచ్చిమిరప, ఉప్పు, అరటిపండు ముక్కలు కలిపి తయారు చేసిన ఉగాది పచ్చడిని దేవునికి నైవేద్యము పెట్టి, తరువాత తాము తింటారు.

(ఇ) కింది పదాలను సొంత వాక్యములలో ఉపయోగించి రాయండి: (2)

(1) సంబరాలు = ______________________

(2) కలిసిమెలసి = ______________________

(ఉ) స్వీయవ్యక్తీకరణ (2)

మీరు ఉగాది పండుగను జరుపుకొను తీరును రాయండి:

## విభాగము II : పద్యభాగము

Q.2 (A) కింది పద్యములను చదివి, సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను కుండలీకరణంలో ఇచ్చిన పదాలతో అర్థవంతంగా పూరించండి: (2)
(బ్రతుకు, ప్రాణి, ప్రగతి, నీరసించి, నీడ)

(1) నిజముగు ______________ ని సాధిద్దాం!

(2) నిలువ ______________ వెదకి కొనును!

(3) నీరు లేక జీవులన్ని ______________ పోకుండును.

(4) ప్రతి ______________ నీరు పొంద పాట్లు ఎన్నో తాను పడును!

నీరే మూలం నీరే జీవం – నీరు లేని లోకం శూన్యం!
నీటిని నిలిపే బాటలువెతకి – నిజముగు ప్రగతిని సాధిద్దాం!

ప్రతి జీవి నీటి కొరకు – పరువులెత్తు పదిక్రోసులు
నీరుగల్గు ప్రాంతమందె – నిలువ నీడ వెదకి కొనును!
ప్రతి ప్రాణి నీరు పొంద – పాట్లు ఎన్నో తాను పడును!
నీరు గల్గు చోట బ్రతుకు – నిశ్చలమై వెలుగొందును!

నీరు లేక జీవులన్ని – నీరసించి పోకుండున
నీరు లేక వృక్షతతులు – నిలువు ఎండి పోకుండున
నీరు లేక బ్రతుకు వారు – నిఖిల జగతి కాననగున
నీటి విలువ తెలియవలెను నీటి నిలువ చేయవలెను!

(ఇ) కింది పదములకు వచనము మార్చి రాయండి: (1)

(1) జీవి = ☐ (2) ప్రాంతాలు = ☐

(ఉ) స్వీయవ్యక్తీకరణ: (2)
నీటిని నిలువ చేసుకొను విధమును మీ సొంతమాటల్లో రాయండి:

(B) కింది పద్యములను చదివి, సూచనానుసారం రాయండి.

(అ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) ఉదయమువేళ ఎడ్లు ఊరికి చేరు చుండెను. ( )

(2) ఎడ్లు కలిసికట్టుగా ప్రతిరోజు కానకేగెను. ( )

(3) మేయుచుండెడి యెడ్లపై మెకము దూకి చంపయత్నించె. ( )

(4) అరరె నీటి తరము గొట్టనట్టి దాని జన్మ కూడ నొక్కటియె. ( )

నాగులా పల్లి గ్రామాన - నాలుగెడ్లు
కలిసి కట్టుగ ప్రతిరోజు - కానకేగి
పొత్తుగా పొట్ట నిండార - పూరిమేసి
చీకటగువేళ నూరికి - చేరుచుండె.

అనుదినం బిట్టులడవికి - యరిగి బాగ
మేసి వచ్చెడి యెడ్లను - మెకముగాంచి
"అరరె వీటి మాంసముతిన - నట్టిదాని
జన్మకూడ నొక్కటియె - యీజగతిపైన"

అని తలంచి వేటాడగా - నరుగుదెంచి
యొక్క చోటను పొదవెన్క - నక్కియుండి
మేయుచుండెడి యెడ్లపై - మెకముదూకి
చంపయత్నించె మిక్కిలి - సాహసమున

(ఇ) కింది 'క' వర్గము నందలి పదములను 'చ' వర్గము నందలి సమానార్థకములతో జతపరచండి: (1)

| 'క' వర్గము | | 'చ' వర్గము |
|---|---|---|
| (1) కాన | ☐ | (అ) భూమండలము |
| (2) జగత్తు | ☐ | (ఆ) మృగము |
| | | (ఇ) అడవి |

(ఉ) స్వీయవ్యక్తీకరణ: (2)

ఎడ్లను చూసిన పులికి కలిగిన అభిప్రాయాన్ని రాయండి.

## విభాగము III : వ్యాకరణము

Q.3

(అ) కింది వాక్యములు సామాన్య/సంయుక్త వాక్యములలో ఏరకమును చెందినవో గుర్తించి రాయండి: (ఏవేని రెండింటికి) (2)

(1) శారీరక ఆనందాన్ని కలిగింపజేసేవి ఆటలు. ☐

(2) అక్బర్ పండితులతోను, కవులతోను తీరిక సమయాన్ని వెళ్ళబుచ్చేవాడు. ☐

(3) పరిసరాలు చాలా అపరిశుభ్రంగా ఉన్నాయి. ☐

(ఇ) కింది వాక్యములో గుర్తింపబడిన ప్రత్యయములు ఏవిభక్తులకు చెందినవో రాయండి : (ఏవేని రెండింటికి) (2)

(1) శివయ్య ఎంతో శ్రద్ధగా వారికి మందులు ఇచ్చేవారు.

కి = [ ]

(2) మీరు న్యూటన్ మహాశయుడి గురించి విని వుంటారు.

గురించి = [ ]

(3) మీ బంధుమిత్రులతో మాట్లాడించాలని పిలుస్తున్నా.

తో = [ ]

(ఉ) కింద గీతలు గీయబడిన పదములు ఏభాషాభాగములకు చెందినవో గుర్తించి రాయండి. (ఏవేని రెండింటికి) (2)

(1) కోతులు కావు అవి నా గురువులు.

అవి = [ ]

(2) నీలి అంచుగల తెల్లని ముతకచీర ధరించేవారు.

తెల్లని = [ ]

ధరించేవారు = [ ]

## (విభాగము IV : లేఖన నైపుణ్యాలు)

Q.5 (అ) నీవు చూసిన ప్రదేశం గురించి కింది అంశాల ఆధారంగా స్నేహితునికి/స్నేహితురాలికి లేఖ రాయండి. (4)

| అంశములు | స్నేహితుడు/స్నేహితురాలి చిరునామ |
|---|---|
| – క్రిస్మస్ సెలవులు | గుణవంత్ / సుగణ, |
| – కుటుంబ సభ్యులు | ఇంటి నెం A-4, |
| – వెళ్లిన విధము | శివమందిర్ రోడ్, |
| – వేసుకున్న ప్రణాళిక | అంబర్‌నాథ్ – 421 501 |
| – వెళ్ళిన ప్రదేశము | (జిల్లా) ఠాణె. |
| – చూసిన స్థలము | (మహారాష్ట్ర) |
| – నీ అనుభవము | |

(ఇ) కింది వాక్యాలను తెలుగునకు అనువదించండి: (4)

(1) Forest are invaluable wealth of a country.

(2) The forest provide food to the tribes.

(3) Forest trees privide shelter to a number of animals.

(4) Forests reduce almospheric pollution.

(ఉ) (1) కింది అంశాల ఆధారంగా కథ రాయండి: (4)

చెట్టు మీద పావురం ______ నీటిలో చీమ ______ జాలి ______ ఆకుతెంచి ______ ప్రాణం కాపాడుకుంది ______ ఒక వేటగాడు ______ పావురం బాణంగురి ______ చీమ చటుక్కున ______ కాలుకుట్టి ______ గురితప్పి ______ ఎగిరి పోయినది. నీతి ______

**(లేదా)**

(2) కింది అంశాల ఆధారంగా నీవు, నీ స్నేహితునితో జంపిన సంభాషణ రాయము:

- స్నేహితుడు
- క్రికెట్
- నిన్న జరిగినది
- శ్రీలంక జట్టు
- భారతీయులు
- చాలా బాగా
- చివరి వరకు
- పాఠశాలలో కూడా